

నేటి దినపత్రిక

# సూర్య



కర్నూలు | నంద్యాల

ఆదివారం | 17 నవంబర్ 2024 పేజీలు 8


బుగ్గ రామేశ్వరునికి

## కలెక్టర్ పూజలు



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్**

మండల పరిధిలోని కాలబుగ్గల వెలసిన బుగ్గరామేశ్వరస్వామిని శనివారం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజేశ్వరి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో ప్రధాన అర్చకులు కళ్ళే లక్ష్మీనారాయణ శర్మ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. దర్శనానంతరం అర్చకులు స్వామివారి వస్త్రాలు అందించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు.

కార్తీకమాసం సందర్భంగా

## ఆకాశదీపం ఏర్పాటు



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:**

కార్తీక మాసోత్సవవాలో భాగంగా శనివారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. ఆలయ ధ్వజస్తంభానికిపై భాగంలో దీనిని ఏర్పాటు చేశారు. ధ్వజస్తంభం వద్ద కార్తీక మాసం ముగింపు వరకు ఈ దీపాన్ని వెలిగిస్తారు. ఈ ఆకాశదీపాన్ని వెలిగించినా, చూసినా సకల పాపాలు నశించి అనంత పుణ్యం లభిస్తుందని, వ్యాధులు తొలగి ఆయురారోగ్యాలు చేకూరతాయని ప్రతీతి. ఈ పూజ కార్యక్రమంలో అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

కార్తిక మాసం సందర్భంగా దేవస్థానం పరిధిలో నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంత గానో

మిగతా 2లో

- మారుతున్న కాలానికి అనుగుణంగా అలవాట్లు
- చెడు అలవాట్లను ఫ్యాషన్‌గా మార్చుకుంటున్న యువత
- మద్యం, ధూమపానంకి బానిసలుగా మారుతున్న విద్యార్థులు

మత్తులో తూలుతున్న

## యువత

**బండి ఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :**

మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామాల్లోని యువత ముఖ్యంగా చిన్న వయస్సులోనే విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారుతున్నారు. సంతోషం వచ్చిన బాధ వచ్చిన మిత్రులతో కలసి గ్రామాలలో నిర్మానుష్య ప్రదేశాలలో మద్యం, ధూమపానం చేయడానికి అలవాటు పడ్డారు. ఉదయం లేచినప్పటి నుంచి పడుకునే వరకు వ్యసనాలకే విద్యార్థులు ప్రాధాన్యం ఇస్తున్నారు. టీ తాగాక ఒకటి, భోజనం చేశాక మరొకటి.. ఏమీ తోచట్లేదని ఇంకొకటి, పనిపై ఉన్నప్పుడు మరొకటి అంటూ గుప్పు గుప్పున పొగ తాగడం అనేకమందికి వ్యసనంగా మారుతోంది. ఊపిరితిత్తుల్లో పొగ నింపి ఆరోగ్యం క్షీణించాక ఆసుపత్రుల చుట్టూ తిరిగేలా చేస్తోంది. గతంలో మద్యం, ధూమపానం చేసే వారిని మదలించే పెద్దలు కాలనుక్రమంలో వాటిని సేవిస్తే తప్పేముంది అనే వరకు వచ్చారు. ఇంకేముంది కుర్రాళ్ళు ఇదే



ఆసరాగా చేసుకొని తమ భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్నారు. మత్తుకు అలవాటు పడిన యువత రాత్రి 10 గంటలు దాటినా రోడ్లపైనే సంచరిస్తు తమ కుటుంబ జీవితాలను బజారునపడేసు కుంటున్నారు. "మద్యం సేవించడం పొగ త్రాగడం ఆరోగ్యానికి హానికరం" మన దేశంలో ఎన్నో ఏళు ్లగా సాగుతున్న

మిగతా 2లో



## చిన్నారిపై లైంగిక దాడి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన చాగలమర్రిలోని శ్రీరాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో 1వ తరగతి విద్యనభ్యసిస్తున్న 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారిపై అదే పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న ఇరువురు విద్యార్థులు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 12వ తేదిన భాదిత చిన్నారిని నిందితులు ఇరువురు పాఠశాలలోని మూత్ర శాలలోనికి తీసుకెళ్ళి అఘాయిత్యానికి పాల్పడినట్లు తల్లిదండ్రులు తెలిపారు. పాఠశాల నుండి సాయంత్రం ఇంటికి వెళ్ళిన భాదిత చిన్నారికి జ్వరం రావడం. పోత్తి కడుపులో నొప్పిగా ఉందని ఏడ్వటంతో చికిత్స నిమిత్తం స్థానిక కెరళ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. ఆ బాలికను పరిక్షించిన డాక్టర్ లైంగిక దాడి జరిగినట్లు సూచించారు. దీంతో మేరుగైన చికిత్స కోసం కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య పరిక్షలు నిర్వహించగా లైంగిక దాడి జరిగినట్లు తెలిసింది. దీంతో పాఠశాల కరస్పాండెంట్ను తల్లిదండ్రులు ప్రశ్నించగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం చేప్పడంతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. జిల్లా ఎస్పి ద్వారా సమాచారం అందుకున్న ఆళ్ళగడ్డ డిఎస్పీ రవికుమార్ బాధిత కుటుంబ సభ్యులను విచారించి వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువురు నిందితులపై. నిర్లక్ష్యం వహించిన కరస్పాండెంట్పై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ విచారణలో స్థానిక ఎస్ఐ రమేష్రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ప్రజల అవసరాలు తీర్చే విధంగా

## వందరోజుల ప్రణాళికలు ఉండాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

ప్రజల అవసరాలు తీర్చే విధంగా వంద రోజుల ప్రణాళికలు ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వందరోజుల లక్ష్యాల పురోగతిపై అబుధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వందరోజుల ప్రణాళికలు మొక్కుబడిగా ఉండకూడదన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా, విజన్ డాక్యుమెంట్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను, జిల్లాలో మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను రెండింటిని సాధించాలని కలెక్టర్ అధికారులను

మిగతా 2లో

సూర్య



ప్రజల అవసరాలు తీర్చే విధంగా

# వందరోజుల ప్రణాళికలు ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. పుచ్చకాయలమాడలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, సీపీఓ హిమప్రభాకర్‌రాజు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేసుకోండి

### శిక్షణకు హాజరైన ప్రజాప్రతినిధులు

**మిడుతూరు, మేజర్ న్యూస్ :** 2025–2026 గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో దశరథ రామయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రమైన మిడుతూరు లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామాల అభివృద్ధిపై సర్పంచులు , ఎంపీటీసీలు ,కార్యదర్శులకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ అనురాధ మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు చేపట్టడంలో సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులు భాగస్వామ్యం కావాలన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి స్థానికంగా వనరులు ఎలా సమకూర్చుకోవాలనే విషయంపై ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీలకు వచ్చే నిధులు ఎలా ఖర్చు చేయాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి సంజన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వేమారెడ్డి రేణుకా దేవి ,వరలక్ష్మి, వెలుగు అధికారులు , సచివాలయ డిజిటల్ సహాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలందరూ సభ్యత్వం తీసుకోవాలి



చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

**చాగలమర్రి పోటో 1.సభ్యత్వ నమోదు చేస్తున్న టిడిపి నాయకులు**

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసు కోవాలని జిల్లా టిడిపి బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు యాదవ్ తెలిపారు. శనివారం టీడీపీ ఇన్‌చార్జ్ యల్లంపల్లె సుబ్బారావు,టి ఎన్ టి యుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు ఆధ్వర్యంలో మైన్‌బజార్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం నమోదుకు రాష్ట్రంలో విశేష స్పందన లభిస్తోందని అన్నారు. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మదళ్ళపల్లె సత్యనారాయణ (అన్నయ్య ), మధు,సుబ్రమాణ్యం,టైలర్ భాష, ,కసినేనిఓబులేసు,బోడెల్ల మోహన్,సుబ్బారావు,లక్ష్మి,రామచంద్రుడు,నాగ,రాజా తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా ఆకాశదీపం ఏర్పాటు



(మొదటిపేజీ తరువాయి)

అలరిస్తున్నాయి.ఆలయం తక్షణ మాడవీధుల్లోని నిత్య కళారాధన వేదిక వద్ద మొదటి కార్యక్రమంలో భాగంగా విజయగౌరి వారి బృందం, గుంటూరు వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన,రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీసాయినాట్యాంజలి ఫైన్ ఆర్ట్సు డెవలప్మెంట్ అసోషియేషన్, నంద్యాల వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శనా భక్తులను అలరించింది.

### శాశ్వత అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం



భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ పథకానికి హైదరాబాదుకు చెందిన సూర్యదేవి రూ.1,00,003విరాళాన్ని శనివారం సమర్పించారు.ఈ మేరకు వారు స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం విరాళాల కేంద్రంలో పర్యవేక్షకులు మధుసూదన్ రెడ్డికి విరాళాన్ని అందజేశారు.అలాగే ఒంగోలుకు చెందిన శేఖర్ రూ.1,00,050 విరాళాన్ని పర్యవేక్షకురాలు హిమబిందుకు అందజేశారు.ఈ సందర్భంగా దాతలను దేవస్థానం తరపున శేష వస్త్రం,లడ్డుప్రసాదాలు,స్వామి అమ్మవార్ల చిత్రపటంతో సత్కరించారు.

## విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పింగళి సూరన స్మారక నంద్యాల శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం కె.ఎన్.యం. మున్సిపల్ హై స్కూల్ వేదికగా తెలుగు, ఇంగ్లీష్ మరియు ఉర్దూ మీడియంలో విద్యార్థులకు "పిల్లల పై స్మార్ట్ ఫోన్ ప్రభావం" అను అంశము పై వ్యాసరచన పోటీలు మరియు "భూమి, మహాసముద్రాలలో ప్లాస్టిక్ కాలుష్యం– నివారణ చర్యలు" అను అంశము పై వక్తృత్వ (ఉపన్యాసం) పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 83 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె .ఎన్.యం. మున్సిపల్ హై స్కూల్ %–% నంద్యాల ప్రధానోపాధ్యాయులు ఎస్.అసదుల్లా హుస్సేని మాట్లాడుతూ గ్రంథాలయ సంస్థ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి పోటీలు నిర్వహించడం హర్షించదగిన విషయం అని, విద్యార్థుల సర్వోన్నతికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. గ్రంథాలయ సిబ్బంది ఆర్.ఇ.శ్రీధర్ మాట్లాడుతూ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక శ్రీ పింగళి సూరన స్మారక నంద్యాల శాఖ గ్రంథాలయం లో ఈ నెల 20వ తేదీన నిర్వహించే 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలలో ప్రముఖుల చేత బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రికార్డు అసిస్టెంట్ ఆర్.ఇ.శ్రీధర్, కె.ఎన్.యం. మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.అసదుల్లా హుస్సేని, ఉపాధ్యాయులు యం. హెచ్.రామ సుబ్బారెడ్డి, ఎస్. అమీరుద్దీన్, పి.ఎస్.రమిజాబి, ఎన్. అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** సచివాలయల సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ హెచ్చరించారు.శనివారం మండలం లోని పెద్దబోధనం సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆయన వివధ రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాబులో ఉండాలన్నారు.పనుల నిమిత్తం సచివాలయాలకు వచ్చే వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు.కార్యక్రమం లో పిఆర్ ఏఈ కొండారెడ్డి,పంచాయతీ కార్యదర్శి రాజేష్,వెల్సపేర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రుక్సానా,డిజిటల్ అసిస్టెంట్ మధులత తదితరులు పాల్గొన్నారు.

# మత్తులో తూలుతున్న యువత



(మొదటిపేజీ తరువాయి)

ప్రచారమిది. పట్టణాల్లో మాత్రమే కనిపించే ఈ చేదు సంస్కృతి పల్లెలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంమత్తులో తూలుతు ఉన్న విద్యార్థి దశలోనే మత్తుకు, పొగాకు విద్యార్థులు బానిసలుగా అయ్యేలా చేస్తుంది. ఇందులో 13 నుండి 18 సంవత్సరాల మధ్యలో విద్యార్థులే అధికంగా ధూమ పానం సేవిస్తూ ఉండటం ఆందోళన కలిగించే అంశం. విద్యా సంస్థలకు వంద గజాల సమీపంలోనే పొగాకు ఉత్పత్తులతో పాటు, ఖైని,జర్ధ,సిమ్లా వంటివి అంగళ్లలో విక్రయాలు జరుగుతుండటంతో యువతతో పాటు పాఠశాల విద్యార్థులు కూడా ఓ అడుగు ముందుకు వేసి పీల్చేస్తున్నారు.పలు పాఠశాల ఆవరణలలో పొగాకు సిగరెట్ ఉత్పత్తుల లభిస్తున్న తనిఖీలు లేకపోవడంతో యువత బానిసలుగా మారుతున్నారు. అలాగే గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం లభిస్తుందటతోపాటు,విద్యార్థులకు మద్యం అమ్మకాలపై సరైన నియంత్రణ లేకపోవడంతో బానిసలుగా మారుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. 18 సంవత్సరాల లోపు వారికి పొగాకు, మత్తు, మద్యం వస్తువులు అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**గుట్కా, పాన్ పరాగ్‌లు అమ్మడం నిషేధం.**
**బండి ఆత్మకూరు ఎస్సై జి.జగన్మోహన్**



గుట్కా, పాన్‌పరాగ్‌లు అమ్మే విక్రయదారులపై కేసులు న మోదు చేస్తున్నాం. గుట్కా, మత్తు పదార్థాలు అమ్మి నట్టు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి. తల్లి దండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలి. గుట్కా, పాన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలవుతు న్నట్టు తెలిస్తే మా దృష్టికి తెస్తే కౌన్సెలింగ్ ఇస్తాం.

**సరదా కాదు.. ప్రాణాంతకం**
**నంద్యాల జిల్లా వైద్యాధికారి డా.వెంకటరమణ**



పొగతాగడం ప్రమాదకర వ్యసనం ప్రాణాంతకం. సిగరెట్‌ను సరదాగా తాగి, పొగ వదలడాన్ని ఫ్యాషన్ గా భావించే వ్యసన పరులకు, దీంతో వచ్చే భయం కరమైన వ్యాధులపై అవ గాహన లేదు. ఊపిరితిత్తులు పాడైపోయి, మోకాళ్ల కింద భాగానికి రక్తం ప్రవహించక నల్లగా మారి చచ్చుపడి పోతాయి. కేన్సర్, గుండె జబ్బులు వచ్చే అవకాశముంది. క్రమంగా శరీర అవ యవాలన్నీ దెబ్బ తింటాయి.

**పొగాకుతో క్యాన్సర్ దరిచేరుతుంది**
**బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డా.భావన రెడ్డి**



పొగాకు వలన ఊపిరితిత్తుల్లో ముప్పువాటిల్లి క్యాన్సర్ కి కారణమవు తుంది. ప్రమాదకర మైన వ్యాధులు సోకు తాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవ కాశం ఉంది. పొగాకు వల్ల కలిగే నష్టాలను ప్రజలతో పాటు ముఖ్యంగా యువత తెలుసుకోవాలి.

# తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు

## – నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. శనివారం సుంకేసుల రోడ్డులోని పాత పంప్‌హౌస్, బిర్లాకాంపౌండ్‌లోని ఖానా-ఖజానాను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో జన తాగునీటి దాహార్తిని తీర్చేందుకు పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. పాత పంప్‌హౌస్ 3ఎంఎల్‌డీ సామర్థ్యం గల మరో నూతన నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. అనంతరం బిర్లాకాంపౌండ్‌కు వెళ్లిన కమిషనర్, ఖాజా-ఖజానా నుంచి సిల్వర్ జూబ్లీ కళాశాల వైపునకు వెళ్లే రహదారిలో అడ్డంగా ఉన్న గోడను తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ జి.రాజశేఖర్, డీఈఈ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న కమిషనర్

# ఆత్మకూరులో చెంచుల స్పందన అర్జీల స్వీకరణ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని చెంచుల సౌకర్యార్థం ఆత్మకూరులోని ఐటిడిఎ ఉప కార్యాలయంలో ఆర్జీలు స్వీకరించడం జరుగుతుందని ఐటిడిఎ ప్రాజెక్టు మేనేజర్ కెజి నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 18వ తేది సోమవారం నిర్వహించే స్పందనను శ్రీశైలం, జిల్లా కేంద్రం నంద్యాలలో కాకుండా చెంచులను దృష్టిలో ఉంచుకొని ఆత్మకూరులోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆవరణంలోని ఐటిడిఎ ఉపకార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధి హామి పథకం సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల, గిరిజన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఈ విషయాన్ని గూడేలలోని చెంచులకు తెలియజేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం చెంచులు శ్రీశైలంలో నిర్వహించే స్పందనకు వచ్చి ఆర్జీలు సమర్పించే వారని, చెంచుల సౌకర్యార్థం 18వ తేది సోమవారం ఆత్మకూరు ఎంపిడిఓ కార్యాలయంలోని ఐటిడిఎ ఉప కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యా కమిటీ ఎన్నికలు నిర్వహించాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నందవరం మండలంలోని కనకవీడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాకమిటీ ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 8వతేదీన విద్యాకమిటీ ఎన్నికలు జరిగాయన్నారు. అయితే రాజకీయ కారణాల వల్ల ఆ పాఠశాల విద్యాకమిటీ ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయన్నారు. దీంతో పాఠశాలలో అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. కావునా విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకొని విద్యాకమిటీ ఎన్నికలు నిర్వహించి కమిటీని ఎన్నుకొని పాఠశాలలో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరారు. లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.




: వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# జాతీయ నెట్‌బాల్ క్రీడాకారుడికి అభినందన

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు పరిధిలోని ఆర్.కొంతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన టి.నవీన్‌కుమార్ 68వ ఎస్‌జీఎఫ్ నెట్‌బాల్ జాతీయ స్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం పాఠశాలలో హెచ్‌ఎం రంగసావిత్రి అభినందించారు. తమ పాఠశాల క్రీడాకారులు జాతీయ స్థాయి నెట్ బాల్ క్రీడాపోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం క్రీడాకారుడికి ట్రావెలింగ్ బ్యాగ్, స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు రాజశేఖర్, క్రీడాకారుడు నవీన్ తల్లిదండ్రులు రమేష్, సుజాతలు పాల్గొన్నారు.



క్రీడాకారుడు నవీన్‌నకుమార్‌ను అభినందిస్తున్న దృశ్యం



# లొద్దిపల్లెలో 21వ పశుగణన

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లొద్దిపల్లె గ్రామంలో 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమం గ్రామ సర్పంచ్ పుష్పమ్మ, పశు వైద్య సిబ్బంది శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి పాడి పశువులు, సన్న జీవాలు, పెంపుడు కుక్కలు మొదలగు సమాచారాన్ని రైతుల నుండి సేకరించారు. ఈ కార్యక్రమం ప్రతి ఐదు సంవత్సరములకు ఒకసారి ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ లక్ష్మీదేవి, పి శ్రీదేవి, పశు వైద్య సహాయకులు సుధీర్, సర్పంచ్ భర్త చిన్న మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

### వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలని

# రిబ్బన్లతో మౌన ప్రదర్శన

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని అసెంబ్లీ తీర్మానం చేయాలని, వారికి పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వాలంటీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నోటికి నల్లరిబ్బన్లు కట్టుకొని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహం ముందు మౌనప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్ల సంఘం నాయకులు శ్రీనివాసులు, వాలంటీర్లు సుకన్య, మక్బుల్‌బాష , గోవిందమ్మ మాట్లాడుతూ 45ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని చెప్పిన సీఎం చంద్రబాబునాయుడు వాలంటరీ వ్యవస్థను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్లకు రూ.10వేలు వేతనం ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించకపోవడం సబబు కాదన్నారు. వెంటనే వాలంటరీ వ్యవస్థకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబయ్య, క్రిష్ణ, చంటి, నాగరాజు, శివాజీ, వాలంటీర్లు రాజశేఖర్, ప్రభాకర్, రామాంజినేయులు, రేష్మ, గౌసియా, రామాంజి పాల్గొన్నారు.




నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# క్రైమ్ స్పాట్

## నారారామ్మూర్తి మృతికి సంతాపం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు నారా రామ్మూర్తి మృతికి టీడీపీ నాయకుడు జోహరాపురం వెంకటేశ్ చౌదరి,తెలుగు యువత నాయకుడు హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి,కస్టర్ నాయకుడు పచ్చరపల్లి ప్రహ్లోదరెడ్డి,లీగల్ నాయకుడు ప్రవిణ్‌కుమార్ శనివారం ప్రగాడ సంతాపం తెలిపారు.కొంతకాలం నుండి గుండెజబ్బుతో బాధ పడుతు హైదరబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పోందుతు కోలుకోలేక మరణించారని పార్టీకి తీరని లోటను అన్నారు.

## పిడుగుపాటుతో మహిళ మృతి

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం గజ్జహళ్లి గ్రామం కురువ కుబేరస్వామి బార్య అనసూయ ఈ నెల 14వ తేదిన మిరప పోలంలో కలుపు తీస్తుండగా పిడుగు పాటుకు గురైయింది.చికిత్స నిమిత్తం ఆమేను కర్నూల్‌లో ఓమ్ని ఆస్పత్రికి తరలించారు.చికిత్స పోందుతు కొలుకోలేక మహిళ ఆనసూయ శనివారం మృతి చెందినట్లు ఎస్ఐ బాలనరసింహులు తెలిపారు.భర్త కుబేరస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



ఆస్పత్రిలో చికిత్స పోందుతూ కొలుకోలేక మృతి

## అదనపు కట్నం కోసం వేధింపుల కేసు నమోదు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద పోలీసు స్టేషన్ పరధిలోని చిన్నహ్యాట గ్రామానికి చెందిన కురవ వీణను అదనపు కట్నం కోసం వేధించిన భర్త అత్తమామాలపై కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ బాలనరసింహులు తెలిపారు.వీణతో ఆదోని పట్టాణానికి చెందిన కురువ లక్ష్మణ కుమారుడు వీరేశ్‌తో వివాహం అయిందన్నారు.వారి కాపురం కొన్ని రోజులు సజావుగా సాగిందని చెప్పారు.తరవాత ఆమేను భర్త అత్తమామలు శారిరకంగా మానసికంగా హింసిస్తు అదనపు కట్నం తీసుకురావాలని వేధిస్తున్నారన్నారు.కురువ వీణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థులకు డిజిటల్ మల్టీకలర్ ప్రింటింగ్‌తో ప్రోగెస్‌కార్డులు అందజేత

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న 2000 మంది విద్యార్థులకు డిజిటల్ మల్టీకలర్ ప్రింటిగ్‌తో ప్రోగెస్‌కార్డుల పాఠశాల పూర్వ విద్యార్థి మిక్కిలినేని వెంకటశివప్రసాద్ అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నజీర్‌ఆహ్మద్ శనివారం తెలిపారు.కార్పోరేట్ పాఠశాల స్థాయిలో రూ.25 వేలు విలువ గల డిజిటల్ మల్టికలర్ ప్రింటిగ్‌తో ప్రోగెస్‌కార్డులు విద్యార్థులకు అందజేయడంతో పాఠశాల కమిటి ఛైర్మన్,కమిటి సభ్యులు ఉపాధ్యాయుల బృదం ఆయనకు హైదయపూర్వకంగా ధన్యావాదాలు తెలిపారు.

## స్వచ్ఛ భారత్‌పై అవగాహన ర్యాలీ




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ భారత్‌లో భాగంగా కోవెలకుంట్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ కోవెలకుంట్ల మన కోవెలకుంట్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక బివి సుబ్బారెడ్డి పార్క్‌లో శ్రమదానం నిర్వహించారు. అలాగే గ్రామ పంచాయతీ నుంచి గాంధీ సెంటర్ వరకు కళాశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సేవకులు, సచివాలయం, గ్రామ పంచాయతీ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వరప్రసాద్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారాలను గ్రామ పంచాయతీ ఇచ్చిన డబ్బాలలోనే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జున్‌రెడ్డి, ఈఓపిఆర్‌డి ప్రకాష్ నాయుడు, గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న వరి పంటను కాపాడుకోవాలి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాల వల్ల కోవెలకుంట్ల మండలంలో దెబ్బతిన్న వరి పంటను రైతులు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.సుధాకర్ తెలిపారు. శనివారం మండలంలోని బిజినవేముల, వెలగటూరు గ్రామాల్లో ఏఓ నిరంజన్, వ్యవసాయ సిబ్బందితో వరి పంటను ఆయన పరిశీలించారు. వర్షం వల్ల నేలవాలిన వరి పంటను వీలైనంత త్వరగా కట్టలుగా కట్టుకుని కాపాడుకోవాలని తెలిపారు. పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. మండలంలో 500 ఎకరాల్లో వరి పంట నేలవాలినట్లు ప్రాథమికంగా నిర్ధారించి వివరాలను అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

సూర్య ఆదివారం | 17 నవంబర్ 2024

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు : ఎస్పీ



పరిశీలిస్తున్న ఎస్పీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. శనివారం పట్టణంలోని ట్రాఫిక్ సమస్య, సీసీ కెమెరాల పనితీరుపై ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వాహనాల రాకపోకలు, జనసంచారం అధికం కావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తిందని, ట్రాఫిక్ సమస్యన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలోని పలు ముఖ్యమైన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు ప్రసాద్, అబ్దుల్‌గౌస్, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ హుసేన్ ఉన్నారు.

## అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదు

### – కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** గత ప్రభుత్వంలో కుడాలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరిని వదిలిపెట్టేది లేదని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నగరంలోని కుడా కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. గత ఐదేళ్లలో కుడాకు ఎంత ఆదాయం వచ్చింది, ఇంకా ఆదాయం తీసుకరావాలంటే ఏం చేయాలన్న వాటిపై అధికారులతో సమావేశం నిర్వహించారు. సమీక్ష అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు విలేఖరులతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో అవకతవకలు జరిగాయన్నారు. వాటన్నింటిపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అవినీతికి పాల్పడిన అధికారులకు శిక్ష తప్పదన్నారు. ఈ సమావేశంలో కుడా అధికారులు సురేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## మ్యాన్‌హోల్స్‌ను ఏర్పాటు చేయండి



కల్వర్టును చూపిస్తున్న సీపీఎం నాయకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ పరిధిలోని 31వవార్డు గురురాఘవేంద్ర నగర్ మెయిన్‌రోడ్డులోని కల్వర్టుకు మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు నాగేష్, లక్ష్మిదేవి, వర్మ, రాజు, జాన్‌బాబు, దావీద్ కోరారు. శనివారం గురురాఘవేంద్ర నగర్‌లో సీపీఎం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వర్టుకు మ్యాన్‌హోల్ లేకపోవడంతో ప్రజల ఇబ్బందులకు గురవుతున్నారు. కల్వర్టును చూసుకోకపోవడం వల్ల అందులో పడే ప్రమాదం ఉందన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మ్యాన్‌హోల్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

### శ్రీ మద్దిలేటయ్య క్షేత్రం

## ఆదాయం రూ. 4.85 లక్షలు

**బేతంచెర్ల మేజర్ న్యూస్:** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటిస్వామి క్షేత్రం కార్తీకమాసం శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున స్వామిఅమ్మవారికి ఆలయ వేదపండితులు ముఖ్య అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వేకువ జామున అభిషేకాలు, గండా దీపాలు ,పుట్టు వెంట్రుకలు మొక్కులు చెల్లించుకున్నారు. రూముల బాడుగలు,సేవ టికెట్లు,లడ్డు ప్రసాదాలు, లీజుల వసూళ్లు, మొదలగు వాటి ద్వారా రూ.4,85,492 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈ ఓ. ఎం.రామాంజనేయులు తెలిపారు.

## ఎందరో ఉద్యమకారుల త్యాగఫలమే గ్రంధాలయాలు



గ్రంథాలయ ఉద్యమ కారుల చిత్ర పటాలకు పూలమాల వేసిన దృశ్యం

**ఆలూరు,మేజర్ న్యూస్** ..ఆలూరు మండలంలోని మొలగవల్లి శాఖ గ్రంథాలయం నందు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయోద్యమ కారులను స్మరించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా శనివారం గ్రంథాలయ ఉద్యమకారులైన శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావు,శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, మరియు శ్రీ పోతూరు నాగభూషణం గార్ల చిత్ర పటాలకు పూజలు నిర్వహించి గ్రంథాలయ ఉద్యమంలో వారి పాత్రలు గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు.అనంతరం గ్రంథాలయ అధికారి విజయభాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించు కోవాలని, ప్రతీ ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని పాఠకులకు తెలియచేసారు.నేడు కవి సమ్మేళనాలు,రచయితల సందేశాల కార్యక్రమం ఉంటుందని ఈ వారోత్సవాల నందు పాఠకులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో ఈరన్న,శ్రీనివాసులు, బాలన్న,నౌనేపాటి మరియు విద్యార్థినీ విద్యార్థులు మరియు పాఠకులు పాల్గొన్నారు .

# ప్రజాస్వామ్యంలో పాత్రికేయ పాత్ర కీలకం

### -శ్రీశైలం ప్రాజెక్టులో ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవం




**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర కీలకమని పలువురు పేర్కొన్నారు.జాతీయ పత్రికా దినోత్సవాన్ని శ్రీశైలం ప్రాజెక్టులో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సూర్యనారాయణ అధ్యక్షతన కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,డ్యామ్ సూపర్డెంటెంట్ వేశపోగు లక్ష్మయ్య,డేవిడ్,ట్రేడ్ యూనియన్స్ ఆఫ్ ఇండియా జిల్లా నాయకులు వై.ఆశీర్వాదం ఆధ్వర్యంలో పలువురు సీనియర్ విలేకరులను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ సూర్యనారాయణ తోపాటు పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారదులుగా ఉంటూ నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే పాత్రికేయ వృత్తి ఎంతో విలువైందన్నారు. అంతకంటే ముందు అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందంతోపాటు సీనియర్ విలేఖరులు వెంకట్ (ఈనాడు), అచ్చయ్య (వార్త), భాష (ఆంధ్రప్రభ), విజయ్(సూర్య), ప్రసాద్ (ఈనాడు ), శ్రీను (మహా న్యూస్) ఉన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో :** జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా బిజెపి శ్రీశైల మండల ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి మల్లికార్జున రావు ఆధ్వర్యంలో విలేకరులు విజయ్,ప్రసాద్ లను శాలవతో సన్మానించారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే విలేకరుల సేవలు అభినందనీయమని మల్లికార్జున పేర్కొన్నారు.

### యూనియన్ బ్యాంక్ ద్వారా

## పొదుపు సంఘాలకు విరివిరిగా రుణాలు




మాట్లాడుతున్న బ్యాంక్ అధికారులు

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :-** పొదుపు మహిళా సంఘాలకు విరివిరిగా రుణాలు మంజూరు చేస్తామని యూనియన్ బ్యాంక్ రీజనల్ ఆర్ఏబి హెడ్ పాండే తెలిపారు. శనివారం బండి ఆత్మకూరు మండలంలోని పొదుపు కార్యాలయంలో ఏపీఎం రామ శేఖర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ బండి ఆత్మకూరు శాఖ మేనేజర్ రవీంద్ర తో కలిసి పొదుపు సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ పొదుపు మహిళలకు విరివిరిగా రుణాల అందజేస్తామని పది లక్షల వరకు ఎటువంటి సర్వీసు చార్జీలు వసూలు చేయమని, రూ.20 లక్షలు రూపాయల వరకు పొదుపు సంఘాలకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే వ్యాపారం చేసే మహిళలకు 10 లక్షల వరకు రుణాలు అందజేస్తామని యూనియన్ బ్యాంక్ సేవలను వినియోగించు కోవాలని కోరారు.రూ.20 చెల్లించడం ద్వారా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా అందిస్తామని, రూ.436 చెల్లించడం ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం ద్వారా రూ.2 లక్షల జీవిత బీమా అందించినట్లు తెలిపారు. అలాగే పొదుపు సంఘాలకు, మహిళలకు బ్యాంకు సేవలో సులభతరం అయ్యేలా మండల పొదుపు కార్యాలయంలోనే బ్యాంక్ కరస్పాండెంట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు సుబ్బయ్య, రహేల్ బాషా, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

**పాములపాడు, మేజర్‌న్యూస్ :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పాములపాడులోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న డాక్టర్ అయ్యంకి వెంకట రమణయ్య,,గాడిచర్ల హరిసర్వోత్తమ రావు,డాక్టర్ ఎస్.అర్ . రంగనాథన్‌బి చిత్రపటాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పాములపాడు మండలం తెలుగుదేశం నాయకుడు ఆర్లగడ్డ హరి సర్వోత్తమ రావు పూలమాలవేసి, నివాళులు అర్పించి వారిని స్మరించుకున్నారు. అనంతరం గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన సేవల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నబి రసూల్, నాగిరెడ్డి ,లింగస్వామి, బాలస్వామి, శీను , మద్దిలేటి, కంబాలపల్లి రమణ, వెంకటేశ్వర్లు మరియు పాఠకులు రాముడు గౌడు, వీరన్న పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులపై

## గ్రామ సర్పంచ్ ఆమోదం తప్పనిసరిగా తీసుకోవాలి

- పంచాయతీ కార్యదర్శులు నియమాలను కచ్చితంగా పాటించాలి
- గ్రామ అభివృద్ధికి సర్పంచ్‌లు అందరూ సహకరిస్తారు : ఎంపీపీ గజ్జల



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గజ్జల

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** గ్రామ పంచాయితీలలో జరిగే అభివృద్ధి పనులకు గురించి సర్పంచ్ లకు అధికారులు తెలియజేయాలని అభివృద్ధి విషయంలో సర్పంచ్ లు అందరూ సహకరిస్తారని ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆళ్లగడ్డ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో మహబూబ్ ఖాన్, తహసిల్దార్ జ్యోతి రత్నాకుమారి, ఎంఈఓ శోభా వివేకావతి, వైస్ ఎంపీపీ నాసారి ప్రసాద్, దాదా పీర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి అధికారి అభివృద్ధి గురించి తెలియజేయాలన్నారు. ప్రతి గ్రామంలోని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి లకు గ్రామాలలో చేయాల్సి ఉన్న పనులు గురించి చెప్పాలని సమన్వయంతో అందరూ కలిసికట్టుగా పని చేసి గ్రామాలను అభివృద్ధి బాటలోకి తీసుకెళ్లి ప్రజల మన్ననలను పొందాలన్నారు. కొన్ని గ్రామాలలో అభివృద్ధికి సంబంధించి జరిగే పనులకు గ్రామ సర్పంచ్ లకే తెలియకుండా పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలు ఏర్పాటు చేసి తీర్మానాలు చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. చివరగా తూతూ మంత్రంగా సర్పంచ్ లకు చెప్పి వారితో మొక్కుబడిగా సంతకం చేయించుకుంటున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. తిరిగి ఇలాంటివి పునారావృతమైతే అధికారుల పనితీరుపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. గ్రామాల్లో అభివృద్ధి విషయంలో అధికారులకు సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పిటిసీలు సహకరిస్తారని అధికారులందరూ వారితో కలిసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో, తహసిల్దార్ లు ఉన్నారని వారి ముందే తాను చెబుతున్నానని ప్రతి పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ లతో కలిసి వారితో చర్చించి గ్రామసభల్లో అభివృద్ధికి సంబంధించిన తీర్మానాలను తయారు చేయాలన్నారు. అభివృద్ధి విషయంలో అందరూ సహకరిస్తారన్నారు. అంతకు ముందుగా గ్రామ పంచాయతీల అభివృద్ధి, విద్యుత్, విద్యాశాఖ, మైనర్ ఇరిగేషన్, వెలుగు, ఉపాధి, రెవెన్యూ, హౌసింగ్ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారులు వివరించారు.

# వాల్మీకి కార్పొరేషన్ చైర్మెన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ దంపతులకు సన్మానం

**రాష్ట్రంలో వాల్మీకుల అభివృద్ధికి కృషి చేస్తామన్న కప్పట్రాళ్ల బొజ్జమ్మ**

**ఆలూరు,మేజర్‌న్యూస్:** వాల్మికి కార్పొరేషన్ చైర్మన్ గా కప్పట్రాళ్ల బొజ్జమ్మను నియమిస్తూ ప్రభుత్వం నుండి ఆదేశాలు మంజూరు కావడంతో మండలంలోని బండపల్లి, సింగవరం తదితర గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీరాములు, రవికుమార్, రామాంజిని, రంగన్న తదితర నాయకులు వారికి శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వెంకటప్ప నాయుడు కుటుంబాన్ని గుర్తించి వారికి వాల్మికి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వగా ప్రత్యర్థులు, ప్రతిపక్ష నాయకులు కప్పట్రాళ్ల బొజ్జమ్మ వాల్మికి కాదని సోషల్ మీడియాలో నిందలు వేశారని కానీ చంద్రబాబు బొజ్జమ్మ కు వాల్మికి కార్పొరేషన్ చైర్మన్ గా జి.ఓ జారీ చేయడంతో అందరి నోళ్లు మూతపడ్డాయి. మండలంలోని పలు గ్రామాల టీడీపీ నాయకులు వాల్మికి కార్పొరేషన్ చైర్మన్ అయిన కప్పట్రాళ్ల బొజ్జమ్మ,రామ చంద్ర నాయుడు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్ తన అనుచరులతో వచ్చి బొజ్జమ్మ దంపతులకు అభినందనలు తెలిపారు. టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు కుటుంబం అహర్నిశలు కృషి చేశారని గతంలో డైరెక్టర్ గా అవకాశం కల్పించారని ఇప్పుడు చైర్మన్ గా నియమించారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని అన్నారు. ఆలూరు నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



కప్పట్రాళ్ల బొజ్జమ్మ,రామచంద్ర నాయుడులు ను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

## రాష్ట్ర వాల్మీకి, బోయ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా

# కప్పట్రాళ్ల బొజ్జమ్మ నియామకం

**– కర్నూలు టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడి**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్ర వాల్మీకి, బోయ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా కప్పట్రాళ్ల బొజ్జమ్మను నియమిస్తూ సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడించారు. శనివారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. పార్టీ కోస పనిచేసిన వారికి టీడీపీ అధినేత తప్పక గుర్తింపు ఇస్తారనడానికి ఇదే నిదర్శనమన్నారు. కప్పట్రాళ్ల వెంకటప్పనాయుడు టీడీపీ కోసం ఎంతో పనిచేశారని, ఆయన మరణం అనంతరం బొజ్జమ్మ టీడీపీకి ఎంతో పనిచేశారన్నారు. టీడీపీ అంటేనే బీసీల పార్టీని, అందుకే ఆమెకు బోయ, వాల్మీకి కార్పొరేషన్ పదవి అప్పగించారన్నారు. కప్పట్రాళ్ల బొజ్జమ్మపై కొందరు అపోహలు సృష్టించారని, అయితే ఆమె నిజమైన వాల్మీకి బిడ్డ అని తెలిపారు. అందుకే సీఎం ఆమెకు చైర్‌పర్సన్ పదవి అప్పగించారన్నారు.



మాట్లాడుతున్న తిక్కారెడ్డి

# సమయ పాలన పాటించాలి

## జీజీహెచ్ సూపరింటెండెంట్



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఆసుపత్రి సిబ్బంది సమయ పాలన తప్పక పాటించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జీజీహెచ్‌లోని ధన్వంతరి హాల్‌లో మినిస్ట్రియల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణయించిన సమయంలో సిబ్బంది ప్రతి ఒక్కరూ ఎఫ్‌ఆర్‌ఎస్ అటెండెన్స్ తప్పకుండా వేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలు, ప్రజల నుంచి ఫిర్యాదులు వేస్తే వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆసుపత్రి మినిస్ట్రియల్ స్టాఫ్ పనితీరును పరిశీలిస్తూ ఉంటామన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం వస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సదరం నుంచి ఫిర్యాదులు వచ్చిన వాటిని త్వరగా పరిష్కారం అయ్యేటట్లు చూడాలన్నారు. మెడికల్ రికార్డు సెక్షన్‌లో బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం వచ్చే వారికి త్వరగా సర్టిఫికెట్లు మంజూరయ్యేటట్లు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు శ్రీరాములు, ఆఫీస అకౌంటెంట్లు కుమారస్వామి, లతీఫ్‌బేగ్, ఆసుపత్రి ఏడీ రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని డీఎల్‌పీవో లక్ష్మి అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక 2025-26పై శనివారం కర్నూలు ఎంపీపీ హాల్లో కర్నూలు మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులకు ఒకరోజు శిక్షణ కార్ర్యమం నిర్వహించారుర. ఈ సందర్భంగా డీఎల్‌పీవో లక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రధాన సమస్యలను గుర్తించి గ్రామ సభ తీర్మానంతో అభివృద్ధి పనులు చేపట్టలన్నారు. గ్రామ సభల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, ఎంపీడీవో రఘునాథ్, ఈవోఆర్డీ అనురాధ, వైస్ ఎంపీపీ నెహామియ, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డీఎల్‌పీవో లక్ష్మి

# రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండలంలోని ఉలిందకొండ గ్రామంలో జరుగుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను టీడీపీ నాయకులు ఇవి.రమణ శనివారం పరిశీలించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబనాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పల్లె పండుగ వారోత్సవాల సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకం కింద ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## చిన్నారికి అండగా నిలిచిన

# వెంకటాపురం శ్రీనివాసులు

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారి ఆరిఫ సుమయాను తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంగలరెడ్డిపేట గ్రామానికి చెందిన శ్రీనివాసులు శనివారం పరామర్శించారు. ఇందులో భాగంగా రూ.5 వేల నగదును చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ నెల 15న వెంగల్‌రెడ్డిపేట గ్రామంలో సల్మాన్, మౌలాబిల కుమార్తె అయిన ఆరిఫ సుమయా ఇంటి ముందు ఆడుకుంటుండగా అటువైపు వెళ్తున్న కారు ప్రమాదవశాత్తు చిన్నారిని ఢీకొట్టింది. దీంతో చిన్నారి కాలుకు తీవ్ర గాయం కావడంతో కుటుంబ సభ్యులు నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంకటాపురం శ్రీనివాసులు ఆసుపత్రికి వద్దకు వచ్చి చిన్నారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరాతీసి కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా సల్మాన్ కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.



ఆరిఫ కుటుంబ సభ్యులకు నగదును అందజేస్తున్న దృశ్యం



చిన్న చెరువులో కనోయింగ్ క యాకింగ్ రాష్ట్రస్థాయి పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

# రాష్ట్రస్థాయి కనోయింగ్ కయాకింగ్ పోటీలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా కనోయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అసోసియేషన్ సహకారంతో నంద్యాల చిన్న చెరువులో పోటీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల నుంచి 130మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్, అడిషనల్ ఎస్పీ యుగంధర్‌బాబు, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ మధుసూధన్‌రావులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ ఈ పోటీలు నంద్యాలలో జరగడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ క్రీడను నంద్యాలలో ఏర్పాటు చేసినందుకు అభినందిస్తూ క్రీడా మంత్రికి తమ తరపున వినతిపత్రం అందజేస్తామన్నారు. ఏఎస్పీ యుగంధర్‌బాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను క్రీడలపై మక్కువ పెరిగేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ పోటీలు ఆదివారంతో ముగుస్తాయని జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ రఫీ, నిర్వాహక కార్యదర్శి అపర్ణ తెలిపారు.

## మహిళలపై వేధింపులకు పాల్పడితే

# కఠిన చర్యలు

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి అన్నారు. శనివారం టౌన్‌మోడల్ హైస్కూల్‌లో ఉపాధ్యాయ సిబ్బందికి పోష్ యాక్ట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన పని చేసే ప్రదేశంలో మహిళలపై జరిగే లైంగిక వేధింపులు, హింసలకు కట్టడి తీసుకోవాల్సిన చర్యలపై వారికి అవగాహన కల్పించారు. 2013లో వచ్చిన చట్టంతో అవి మరింత బలోపేతం అయినట్లు తెలిపారు. ఈ సదస్సులో శాశ్వత లోక్‌అదాలత్ చైర్మన్ వెంకటహరినాథ్, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ హనుమంతరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బి.లీలావెంకటశేషాద్రి

# గ్రంధాలయ వారోత్సవాలు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకోవడం జరిగిందని గ్రంధాలయ అధికారిణి సుమలత తెలిపారు. ఈ నెల 11న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు పొందిన వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణను సత్కరించినట్లు తెలిపారు. అలాగే టీడీపీ నాయకులు ఉస్మాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని గ్రంధాలయ అధికారులకు అందజేశారు.

# హెూటళ్లలో డోమెస్టిక్ గ్యాస్‌ను వాడితే కఠిన చర్యలు

- మండలంలో గ్యాస్ సిలిండర్ల దొంగతనాలతో తనిఖీలు
- తహసీల్దారు ఆల్ఫ్రెడ్, సియస్ డిటి శ్రీనివాసులు

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** గృహ వినియోగం కోసం వాడే డొమె స్టిక్ గ్యాస్ సిలిండర్ల ను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని బండి ఆత్మకూరు తహసిల్దారు ధోని ఆల్ఫ్రెడ్, సివిల్ సప్లై డిటి శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం మండలంలోని సంతజూటూరు గ్రామంలో పలు హెూటల్లను ఆకస్మిక తనిఖీ చేశారు. హెూటల్ నిర్వాహకులతో తహసిల్దారు, సివిల్ సప్లై డిటి మాట్లాడుతూ ఇళ్ళలో వినియోగం కోసం ప్రభుత్వం ప్రజలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అందిస్తుందన్నారు. ఇంటిలో వాడే సిలిండర్ 16 కిలోలు మాత్రమే ఉంటుందని వాటిపై కేవలం గృహ వినియోగం కోసం మాత్రమే అని ముద్రితం అయి ఉంటుందని వివరించారు. రాయితీతో సరఫరా అయ్యే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ను కమర్షియల్‌గా వాడితే చట్ట రీత్యా జరిమానా తో పాటు కేసులు నమోదు చేస్తామని హెూటల్ నిర్వాహకులకు హెచ్చరించారు. వారంలోగా వాణిజ్య సముదాయాలు హెూటల్‌లలో కమర్షియల్ సిలిండర్లు మాత్రమే వాడాలని నిర్వాహకులకు సూచించారు. వాణిజ్య వ్యాపారాల కోసం డామిస్టిక్ సిలిండర్లను ఉపయోగిస్తున్నారన్న సమాచారంతో హెూటల్లు తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అంతేకాకుండా ఇటీవల మండలంలో గ్యాస్ సిలిండర్ల దొంగతనాలలో అధిక మొత్తంలో డొమెస్టిక్ సిలిండర్లు వాణిజ్య అవసరాల కోసం ఉపయోగినట్లు తెలియడంతో అధికారులు తనిఖీలు చేపట్టడం విశేషం.



హెూటల్ నిర్వాహకులకు సూచనలిస్తున్న తహసీల్దారు, సియస్ డి టి

## పెద్ద గౌరమ్మ పండుగకు

# బాణాలను విక్రయిస్తే తప్పా..?

- ★ ఒకే వ్యాపారీకి వత్తాసు పలకడం పలువురికి ఆంతర్యమేమిటో..
- ★ పోలీసు, రెవిన్యూ అధికారులు అవకాశం కల్పించిన ఇతరులకు మింగుడు పడలేదు
- ★ అంగట్లో కళ్ళు కప్పి విక్రయించిన వ్యాపారీ.. గస్తీ తిరిగిన పోలీసులు
- ★ హొళగుందలో బాణాలు లేక కళ తప్పిన పండుగ వాతావరణం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హిందూ సాంప్రదాయ బద్దంగా జరుపుకునే పండగలో భాగంగ కార్తీక పౌర్ణమిని పురష్కరించుకుని మరసటి రోజు జరిగే పెద్దగౌరమ్మ పండుగను మండలంలోని ప్రతి గ్రామాల్లో అత్యంత వైభవంగా జరుపుకుంటారు.ముఖ్యంగా కర్ణాటక ప్రాంతాలకు సరిహద్దులోని మండలం ఉండడంతో ఈ పండుగకు ప్రాధాన్యతను ఇస్తున్నారు.మహిళల పండుగ కావడంతో పండుగను కన్నుల పండువగా జరుపుకుంటారు. అలాంటి పండుగకు ఈ సారీ మింగుడు పడని కొంతమంది వ్యక్తులు బాణాలను విక్రయించడానికి అడ్డు కట్టు వేశారు.సరదా పండుగకు బాణాలను వికయించడం తప్పేమిటి..?. పోలీసులు, రెవిన్యూ అధికారులతో అనుమతి పోంది బాణాలను విక్రయిస్తుంటే కొంతమంది అది నేరంగా బావించారు. పెద్ద గౌరమ్మ పండుగ ఉందని రెండు రోజుల పాటు బాణాలు విక్రయిస్తామని అనుమతిని ఇవ్వాలని పలువురి చిన్న వ్యాపారీలు పోలీసు అధికారులను అనుమతిని కోరగా మా దృష్టిలో అందరు సమానమే అంటు ఉన్నతాధికారులను సంప్రదించి రెండు రోజులు పాటు జరిగే లోకల్ పండుగకు పోలీసు అధికారులు కూడా అవకాశం ఇచ్చారు.కాగ పెద్ద వ్యాపారీ టెంట్ వేసుకుని రెండు రోజులగా వ్యాపారం చేస్తున్నా ఆ వ్యాపారీ కంటికి కనబడలేదు గానీ నలుగురు వ్యక్తులు మంచాలు వేసుకుని ఒక్క రోజు కూడా సరిగ్గా వ్యాపారం చేయకుండానే బాణాలను విక్రయించడానికి అడ్డు కట్టు వేశారు.దింతో పోలీసు అధికారులు శనివారం పండగ రోజున ఎవరికి అనుమతిని ఇవ్వకపోవడంతో ఈ సారీ హొళగుందలో బాణాలు విక్రయించడానికి చిన్న వ్యాపారులకు అవకాసం లేకుండాపోయింది.దింతో హొళగుందలో పెద్ద గౌరమ్మ పండుగకు బాణాలు లేక పండుగ వాతవరణంకు కళ తప్పింది.ఒక వ్యాపారీ మాత్రం అంగట్లో గుట్టుగా విక్రయించాడు.ఈ విషయంపై ఎస్ఐ బాలనరసింహులుకు సమాచారం ఇవ్వడంతో వ్యాపారస్తుడికి హెచ్చరించారు.ఆదేవిధంగా గ్రామంలో వీధుల వారిగా పోలీసులు గస్తీ తిరగి బాణాలను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆయితే అప్పులతో బాణాలను తెచ్చుకున్నామని బాణాలను విక్రయించానికి కొంతమంది స్వార్థపరులు అడ్డుకట్టు వేశారని చిన్న వ్యాపారస్తులు వాపోయారు.పెద్ద వ్యాపారీకి వస్తాసు పలకడం కొంతమందికి ఆంతర్యమేమిటో అర్థంకావడంలేదని సందేహం వ్యక్తం చేశారు.మేము ఏమన్నా స్మగ్లింగ్ చేస్తున్నామా..? లేకా గంజాయిని అమ్ముతున్నామా..? సరదా పండుగుకు అందరి ముందు బాణాలే కదా విక్రయిస్తున్నామని వ్యాఖ్యానించారు.అన్ని ప్రాంతాల్లో ఒక ఎత్తు అయితే హొళగుందలో ఒక ఎత్తుగా ఉందని ఇదేమి ఊరో ఆంతా నాకే కావాలి..కొంతమందికి నేనే భాగుండాలి అనే స్వార్థం నిలువెత్తుల్లో పాకుకుని పోయిందని చిన్న వ్యాపారులు నిష్టురంగా మాట్లాడారు.మండలంలోని గ్రామీణా ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు బాణాల కోసం పలువురిని సంప్రదించారు.బాణాల పరిస్థితి ఇది అని తెలుసుకున్న తరవాత మింగుడు పడని వ్యక్తులను తిట్టుకున్నారు.హొళగుందలో బాణాలు దొరకకపోవడంతో ఇతరప్రాంతాల నుండి తెచ్చికుని పండుగను జరుపుకునే పరిస్థితి హొళగుందలో ఏర్పడింది.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి

## పార్టీ కోసం కష్టపడ్డ మాకు గుర్తింపెక్కడా..?

### పసుపు జెండాను మోసిన కార్యకర్తల కష్టానికి విలువలేదా..?

### యువనేత సమక్షంలోనే తెలుగు తమ్ముళ్ళ వాగ్వివాదం

### పార్టీ బలోపేతానికి కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు : కోట్ల రాఘవేంద్రారెడ్డి

### సమీక్ష సమావేశం నుండి అర్ధాంతరంగా వెళ్ళిపోయిన యువనేత కోట్ల

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** 2024 ఎన్నికల కంటే ముందు నుండి మండలంలో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడ్డ మాకు గుర్తింపు ఎక్కడా ఉందని, మండలంలో పసుపు జెండాను మా భుజాలపై మోసిన మాకు సముచితస్థానం ఎక్కడ ఉందని, ముందున్న చెవులకంటే...వెనకొచ్చిన కొమ్ములకే పట్టంకడితే మా పరిస్థితి ఏంటని ప్యాపిలి మండల తెలుగుతమ్ముళ్ళు యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి సమక్షంలో వారి అసహనాన్ని వెల్లడించి, ఒకరిపై నొకరు వాగ్వివాదం చేసుకున్నారు. శనివారం ప్యాపిలి పట్టణంలోని షాదిఖాన నందు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశానికి యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా తెలుగుతమ్ముళ్ళు ఒకరిపై నొకరు వాగ్వివాదం చేసుకుంటూ కొన్ని ఏళ్ళుగా తెలుగుదేశం పార్టీ జెండాను మోసిన మాకు గుర్తింపు ఇవ్వడంలేదని, పసుపు జెండాను మా భూజాలపై మోసి, అధికారంలేని సమయంలో అధికారపార్టీ నాయకులు మమ్ములను ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా పార్టీ కోసం కష్టపడ్డామని, అక్రమకేసులు బనాయించినా పసుపు జెండాను మా భూజాన నుండి తీయలేదని, అలాంటి మాకు నేడు అధికారంలో ఉన్నా కూడా సరైన గుర్తింపు లేకపోవడం దారుణమని వారి ఆవేదనను వ్యక్తం చేశారు. ఇదే విధంగా మండలంలో కష్టపడ్డ కార్యకర్తలకు, నాయకులకు పార్టీ నేతలు గుర్తించకుంటే మండలంలో టిడిపికి గడ్డుకాలమేనని ఎన్.రంగాపురం, బోయిన్‌చెరువుపల్లి, ఊటకొండ గ్రామాల టిడిపి కార్యకర్తలు యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి సమక్షంలోనే ఆరోపణలు చేశారు. అందుకు కోట్ల రాఘవేంద్రారెడ్డి నాయకులు, కార్యకర్తలను శాంతింపజేస్తూ, సున్నితంగా సర్దిచెప్పి, మండలంలో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ సముచితస్థానం కల్పించి, అందుకుతగ్గ గుర్తింపును పార్టీ పెద్దలు, ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి తప్పక కల్పిస్తామన్నారు. యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి సమక్షంలో తెలుగుతమ్ముళ్ళు ఒకరిపైనొకరు వాగ్వివాదం చేసుకోవడంతో మండలంలో రాజకీయం రసవత్తరంగా మారింది. దీంతో కోట్ల రాఘవేంద్రారెడ్డి సమీక్ష సమావేశం నుండి అర్ధాంతరంగా వెళ్లిపోయారు. ఈ సమీక్ష సమావేశంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, బత్తుల రమేష్‌రెడ్డి, లక్ష్మినారాయణయాదవ్, ఆర్ఈ.నాగరాజు, ఖాజాపీరా, నడిగడ్డ నాగేంద్ర, కొంగనపల్లె మధు, గుడిపాడు వెంకటరెడ్డి, మెట్టుపల్లి సుదర్శన్, పెద్దపూదిళ్ళ ప్రసాద్‌రెడ్డి, మాధవరం స్వామి, కడితం ప్రతాప్‌రెడ్డి, ఎస్‌కె.వలి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు స్విమ్మింగ్ పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్‌లో జిల్లా ఈత జట్టు బాల,బాలికల ఎంపిక పోటీలు నిర్వహిసుతన్నట్లు కర్నూలు జిల్లా అక్వాటిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నరసింహయ్య, రామక్రిష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు గ్రూపుల్లో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం 9292757888 నెంబరును సంప్రదించాలని వారు కోరారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలంలోని రేవనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డా.విద్యాసాగర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. విద్యార్థుల బరువు, వారి ఆరోగ్యానికి సంబంధించిన పలు పరీక్షలను నిర్వహించామని వైద్యులు తెలిపారు. అవసరమైన వారికి జిల్లా స్థాయి ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు. ప్రతి శనివారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి బరువు, పెరుగుదల లేకపోవడం వంటి వాటిని గుర్తించి వైద్య సేవల కోసం రిపోర్ట్ పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షల రిపోర్ట్‌ను అందజేస్తున్న వైద్యులు

## టిడిపి సభ్యత్వం ప్రతి కార్యకర్తకు భరోసా

### టిడిపి యువ నాయకులు కోట్ల రాఘవేంద్రారెడ్డి



ఏనుగుమర్రిలో సభ్యత్వ నమోదు చేయించిన కోట్ల రాఘవేంద్రారెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు టిడిపి నాయకులకు, కార్యకర్తలకు భరోసాలాంటిదని నియోజకవర్గ టిడిపి యువ నాయకులు కోట్ల రాఘవేంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని షాదిఖాన నందు శనివారం నిర్వహించిన సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశానికి కోట్ల రాఘవేంద్రారెడ్డి హజరైయ్యారు. ఈ సందర్భంగా బూత్ ఇంచార్జలతో గ్రామాల వారిగా సభ్యత్వాల నమోదు ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిధిలోని ఏనుగుమర్రి గ్రామానికి చేరుకున్న కోట్ల రాఘవేంద్రారెడ్డి స్వయంగా కార్యకర్తల గృహాల వద్దకు వెళ్లి గ్రామ సీనియర్ టిడిపి నాయకులు మోపూరి రామకృష్ణ ఆధ్వర్యంలో సభ్యత్వాలను నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి సుదర్శన్, బూత్ ఇంచార్జ్ సూర్యనారాయణ, మోపూరి రాము, అరిగెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీభాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలి

- సీమ సాగునీటి రంగానికి 42శాతం నిధులు కేటాయించాలి
- రాయలసీమ హక్కుల దినోత్సవం



మాట్లాడుతున్న రాయలసీమ వైయన్ రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ హక్కుల పత్రమైన శ్రీభాగ్ ఒడంబడిక జరిగి సరిగ్గా 87సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఒప్పంద పత్రంలోని కీలక అంశాలైన కృష్ణా, తుంగభద్ర నదీ జలాలలో ప్రథమ ప్రాధానోయత, పాలనా వికేంద్రీకరణలో భాగంగా రాజధాని, హైకోర్టులాంటి హామీలను నేటికి ఏర్పాపటు చేయకపోవడం పట్ల రాయలసీమ సాగునీటి రంగంలో పాటు అన్ని రంగాలలో వెనకబడడమే కాకుండా పాలనా వికేంద్రీకరణలో కూడా రాయలసీమ ప్రాంతం వివక్షతకు గురవుతోందని సీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వైయన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని భగీరథ సమావేశ మందిరంలో రాయలసీమ హక్కుల దినోత్సవాన్ని సాగునీటి సాధన సమితి నిర్వహించింది. ఈసందర్భంగా సాధన సమితి ఉపాధ్యక్షులు వైయన్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం కూడా రాయలసీమకు హక్కులను కల్పించినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ హక్కుల అమలు దిశగా అడుగులు వేయడంలో విఫలమయ్యారన్నారు. ప్రభుత్వాలు ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను చేపడతామని అంటూనే రాయలసీమ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులో తీవ్ర వివక్షతను చూపడం వల్ల కృష్ణా, తుంగభద్ర నదీ జలాల్లో హక్కులు ఉన్న నీటిని కూడా వినియోగించుకోలేని పరిస్థి వచ్చిందన్నారు. సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి మన నీటి హక్కుల కోసం భ గీరథ ప్రయత్నం చేస్తున్నారని ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మనము కూడా ఒక్కో భగీరథుడిలాగా తయారై మన నీటిని మనం సాధించుకోవాలని తెలిపారు. ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఏజీఎం శివనాగిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ సంప్రదాయక వనరులైన చెరువుల నిర్మాణం, నిర్వహణ పట్ల పాలకుల నిర్లక్ష్యం వలన రాయలసీమ జల సంరక్షణలో విఫలమైందన్నారు. సీమ సాగునీటి రంగాన్ని చక్కదిద్దడానికి 42శాతం నిధులు కేటాయించాలన్నారు. న్యాయవాది కృష్ణారెడ్డి, బాలీశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, కొండారెడ్డిలు మాట్లాడుతూ సీమలో ఏర్పాటు చేయాల్సిన హైకోర్టు గురించి మాట్లాడని పాలకులు పాలనా వికేంద్రీకరణలో భాగంగా సీమలో ఏర్పాటైన హ్యూమన్ రైట్స్ కమిషన్, లోకాయుక్త, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్, కొప్పర్తిలో ఏర్పాటైన శిక్షణ కేంద్రాన్ని అమరావతికి తరలించడానికి చట్టాలు రూపొందించే ప్రక్రియను చేపట్టడం ఆందోళన కలిగిస్తుందన్నారు. రాయలసీమ హక్కులను గౌరివించి పాలకులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏరువ రామచంద్రారెడ్డి, మురళీధర్‌రెడ్డి, రామప్రసాదరెడ్డి, రామసుబ్బారెడ్డి, కొమ్మా శ్రీహరి, భాస్కర్‌రెడ్డి, పులికొండన్న, చిన్న రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకోవడం

# అందరి బాధ్యత

## -గ్రంథాలయ అధికారిణి అరుణకుమారి

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకోవడం అందరి బాధ్యత అని ఆళ్లగడ్డ ప్రభుత్వ గ్రంథాలయ అధికారిణి అరుణ కుమారి అన్నారు. ఇందులో భాగంగా శనివారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు యస్. ఆర్. రంగనాధన్, పాతూరి నాగభూషణం, వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ ఉద్యమంలో పాలుపంచుకున్న వారిని 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్మరించుకొని వారి సేవలను గుర్తు చేసుకోవాలని సూచించారు. ప్రముఖుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే శుక్రవారం నిర్వహించిన పుస్తక ప్రదర్శన విద్యార్థులకు ఎంతో



ప్రముఖులను స్మరిస్తున్న దృశ్యం

ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాణించాలని సూచించారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాల ద్వారా విద్యార్థులు యువతీ యువకులు విజ్ఞానాన్ని పెంపొందించుకొని పోటి పరీక్షల్లో రాణించి భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని అరుణకుమారి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు ,విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయ ఉద్యమకారులు నిరంతర స్మరణీయులు




**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ :** 57వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా వెల్దుర్తి గ్రంథాలయంలో గ్రంథాల అధికారిణి కవితబాయి మరియూ వెల్దుర్తి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో గాడి చర్ల హరి సర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య ,ఎస్.ఆర్ రంగనాథన్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెల్దుర్తి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయి ప్రసాద్ మాట్లాడుతూ నాటి స్వతంత్ర ఉద్యమానికి గ్రంథాలయ ఉద్యమం వెన్నెముకగా నిలిచిందని ఆంధ్ర ప్రదేశ్ లో మొదలైన గ్రంథాలయ ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించిందని ఆ గ్రంథాల ఉద్యమానికి తమ నా ప్రాణాలను అర్పించి త్యాగాలు చేశారని అటువంటి గ్రంథాలయ ఉద్యమకారులను స్వసంత్ర పోరాట యోధులను ఎన్నటికీ మరువరాదని యువతరం వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలని కోరారు. గ్రంథాలయ అధికారిణి కవిత భాయి మాట్లాడుతూ గ్రంథాలయాలను నేటికీ ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా ఆనాటి గ్రంథాలయ ఉద్యమకారులు కృషి చేశారని వారి కృషి ఎన్నటికీ మరువరాదని ఆమె తెలిపారు. నేషనల్ ప్రెస్ డే సందర్భంగా వెల్దుర్తి మండల పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ఎందరో బాధితుల బాధలను పత్రికల ద్వారా ఎంతోమందికి తెలిపి వారి జీవితాలు బాగుపడేలా కృషి చేస్తున్నారని పాత్రికేయులు అభినందనీయులని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయి ప్రసాద్ గ్రంథాలయ అధికారిణి కవిత భాయి, ఖాదర్ భాషా సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో విధాన్ సే సమాధాన్

## మహిళ న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో విధాన్ సే సమాధాన్ మహిళ న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ సీనియర్ సివిల్ జడ్జి మరియు చైర్ పర్సన్ జస్టిస్ ఎస్.తంగమని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు జరుగుతున్న అన్యాయం చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఆడపిల్లల తల్లిదండ్రులు చిన్నారులను బాల్య వివాహాలకు దూరంగా ఉంచాలని మహిళలకు వివరించారు. చిన్నారులను ఉన్నత చదువులు చదివించి వారి భవిష్యత్తుకు నాంది పలకాలన్నారు. రాజ్యాంగం ప్రకారం మగ పిల్లవాడికి,ఆడపిల్లకు సరి సమానంగా తల్లిదండ్రులు చూడాలన్నారు. అదేవిధంగా చిన్నపిల్లలను వదిలి పక్కింటి వారికి చెప్పి తల్లిదండ్రులు కూలి పనులకు వెళుతుంటారు. అలా పక్కింటి వారికి చిన్న పిల్లలను ఒప్పించి వెళ్లకూడదన్నారు. అలాగే చిన్నపిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు ఇచ్చి మానవ మృగాలు తీసుకెళుతున్నట్లు అయితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై. అశోక్, ఎంపీడీవో సుహాసినమ్మ, సీనియర్ అడ్వకేట్ గోపాల్ రెడ్డి,అడ్వకేట్ ఎం. కుమారి, ఐసిడిఎస్ అధికారి లుక్ ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రణాళికతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ప్రణాళికతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, ఎంపీపీ తిప్పన్న, జడ్పిటిసి రంగనాథ్ గౌడ్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో సర్పంచ్లు, ఎంపిటిసిలు,పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, గ్రామ ఐక్య సంఘం సభ్యులకు గ్రామపంచాయతీ 2025-26అభివృద్ధి ప్రణాళిక వివిధ అంశాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ తిప్పన జడ్పిటిసి రంగనాథ్ గౌడ్ హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలందరితో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామ అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములుగా చేస్తూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కార దిశగా చర్యలు చేపట్టి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు,త్రాగునీటి సమస్య, శానిటేషన్ వాటిపై దృష్టి సారించి తీర్మానాలు చేసి అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అదేవిధంగా వృద్ధాప్య పెన్షన్లు, ఇంటి నిర్మాణాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. మొక్కలు పెంచడానికి స్థలం ఉన్న ప్రతి ఇంటి ముందు గ్రామపంచాయతీలో ఒక మొక్కను పెంచే విధంగా చూడాలని దీనివల్ల పర్యావరణ కాలుష్యం తగ్గి గ్రామం పచ్చదనంగా ఉంటుందని కుటుంబాలు గ్రామాల అభివృద్ధికి మహిళల పాత్ర ఎంత ముఖ్యమని పొదుపు సంఘాల మహిళలు ప్రతి ఒక్కరిని చైతన్యవంతులను చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సుబ్బరాయుడు, ఆయా శాఖల మండల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ సహాయకులు, పొదుపు ఐక్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



**నందికొట్కూరు మేజర్‌న్యూస్:** నందికొట్కూరు మండలం పరిధిలోని వివిధ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి.శనివారం నందికొట్కూరు పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ గర్ల్స్, సంతపేట పాఠశాలను సందర్శించి అక్కడ మౌలిక వసతుల పై ఆరాతీసారు ,అలాగే పాఠశాలకు మంజూరు అయినటువంటి నూతన తరగతి గదుల భవన నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.పదవ తరగతి విద్యార్థుల యొక్క ఉత్తీర్ణత శాతం పెంచడానికి అమలు చెయ్యవలసిన ప్రణాలికను వివరించారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచాలని ఉపాధ్యాయులను కోరారు.అపార్ త్వరగా పూర్తి చెయ్యాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు .పదవతరగతి విద్యార్థుల కు పరిక్షలకు ఏవిదంగా సన్నధం కావాలి అని తగుసూచనలు చేసారు.విద్యార్థులకు మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజన అందించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి పి సుభాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులపై చిన్నచూపు తగదు



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులను జిల్లా ఉన్నతాధికారులు చిన్న చూపు చూడడం తగదని పంచాయతీ కార్యదర్శులు అన్నారు. శనివారం ఎంపీడీవో శ్రీనివాసులు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన నంద్యాల జిల్లా కలెక్టర్ టెలికాన్ఫిరెన్స్ లో పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి మాట్లాడడం జరిగిందని ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ ఉమ్మడి జిల్లాలలోని ఎంపీడీవోలకు వినతి పత్రాలను మండలాలలో అందించడం జరుగుతుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులకు గ్రామ సచివాలయ బాధ్యతలు లేకుండా పంచాయతీ పరిధిలో పనులు చేసేలా ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేయాలని కోరారు. తమ శాఖకు సంబంధంలేని బాధ్యతలు అప్పగించడం వల్ల పని భారం పెరిగి మానసికఒత్తిళ్లకు లోనవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మద్దిలేటి, సురేష్, మురళిమోహన్,రవి, జయపరిమళ, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

సంతాపం తెలిపిన

# కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తినాయుడు మృతి పట్ల కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో రామ్మూర్తినాయుడు మృతిచెందడం బాధకరమన్నారు. ఆయన మృతి నారా కుటుంబానికి తీవ్ర లోటన్నారు. రామ్మూర్తి నాయుడు పార్టీకి ఎనలేని సేవలు చేశారన్నారు. రామ్మూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ఎంపీ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# రామ్మూర్తినాయుడు మృతి పార్టీకి తీరని లోటు

## టి.యన్.యస్.ఎఫ్ ఆధ్వర్యంలో

## చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడుకి ఘన నివాళి

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మృతి పార్టీ కి తీరని లోటని టి.యన్.యస్.ఎఫ్ నంద్యాల పార్లమెంటు అధికార ప్రతినిధి యమ్.జలీల్ బాషా అన్నారు.శనివారం మండల పరిధిలోని నన్నూరు గ్రామం లో రామ్మూర్తి నాయుడు చిత్ర పటానికి పూలమాలలు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షులు షేక్ ఖాజామియ్యా , పాణ్యం మైనారిటీ కార్యదర్శి హాసేన్ సర్కారు , మాజీ మండల కోఆప్షన్ సభ్యులు యస్.షంషుద్దీన్, నన్నూరు టీడీపీ పార్టీ నాయకులు ఆయ్యన్న,మునీశ్వరయ్యా ,షేక్ షేరా,నూర్ అహ్మద్, ఆంజనేయులు, మహ్మద్ హనీఫ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## హైందవ శంఖారావం బహిరంగ సభకు

# శ్రీ మఠం పీఠాధిపతులకు ఆహ్వానం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** జనవరి 5న విజయవాడలో జరిగే హైందవ శంఖారావం బహిరంగ సభకు మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులకు ఆహ్వానించినట్లు కర్నూలు జిల్లా శంఖారావం కో–కన్వీనర్ న్యాయ కంటి భీమారెడ్డి తెలిపారు. శనివారం వారు సుప్రసిద్ద పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్రతీర్థులకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందన్నారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు మాట్లాడుతూ, దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేసి, స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థకు అప్పగిస్తూ, వెంటనే చట్ట సవరణ చేయాలని సూచించారు. ధర్మో రక్షతి రక్షితః అన్నట్లుగా మన సనాతన హిందూ సంప్రదాయంలో హిందూ దేవాలయాలు, మఠాలు, పీఠాలు విశ్వ



మఠం పీఠాధిపతులను ఆహ్వానిస్తున్న జిల్లా శంఖారావం కో–కన్వీనర్

వ్యాప్తంగా సమాజంలో ఉన్న విషయం అందరికి తెలిసినదే అన్నారు. వీటిని ఆయా రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు చట్టాలు చేపట్టి హిందూ దేవాలయాలపైన, మఠాలపైన, పీఠాలపైన అధిపత్యం చలాయించడం పవిత్రమైన భారతీయ సమ్మిదానానికి చాలా విరుద్దమైనటు వంటిదని తెలిపారు. కావున హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తిని కల్పించాలి అనే నినాదంతో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టబోయే హైందవ శంఖారావం బహిరంగ సభకు మా తరపున పూర్తి మద్దతు తెలుపుతూ, హిందూ బంధువులు, భక్తులు, హిందూ సంఘాలు అందరూ కూడా దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించే వరకు కలిసి కట్టుగా పోరాడాలని, విశ్వహిందూ పరిషత్ వారికి సహాయ సహాకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార మండలి సభ్యులు, మంత్రాలయం సూర్య నారాయణ చార్యులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు భీమలింగారెడ్డి, శ్రీరాములు యాదవ్, మురళీధర్, సోమిరెడ్డి, సీతారాముడు, గురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అంచనాల మేరకు అభివృద్ధికి కృషి చేస్తాం

## – బిజెపి నాయకుడు మధుసూదన్ శర్మ

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే పార్థసారధి అంఛనాలకు అనుగుణంగా అభివృద్ధికి కృషి చేస్తామని కౌన్సిలర్ లలితమ్మ భర్త బిజెపి నాయకుడు మధుసూదన్ శర్మ పేర్కొన్నారు. ఆదోని మున్సిపాలిటీ అమరావతి నగర్ వార్డులో వ్యక్తిగత మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం వలన చిన్న పిల్లలు, మహిళలు బహిర్భూమికి వెళ్లినప్పుడు పందులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కౌన్సిలర్ లలితమ్మ భర్త బిజెపి నాయకుడు మధుసూదన శర్మ శనివారం ఆదోని మున్సిపల్ కమీషనర్ కృష్ణ దృష్టి తీసుకెళ్ళి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, డ్రైనేజీలు, రోడ్లు లేకపోవడంతో ఇళ్లలోని నీరు రోడ్లపైన ప్రవహిస్తూ, ప్రజలు నడవడానికి చాలా కష్టంగా ఉందని, డ్రైనేజీ నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని, మహిళల కోసం మూడు కమ్యూనిటీ మరుగుదొడ్లు నిర్మించాలని కమీషనర్‌ను కోరారు.



కమీషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకుడు

# పాఠశాలలో క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పించాలి

## డోన్ డిఎస్‌పి శ్రీనివాసులు



డిఎస్‌పిని సన్మానించిన ఎంఈఓ, జాతీయ క్రీడాకారుడు, ప్రభుత్వ, ప్రైవేట్ పిఈటిలు

**డోన్, మేజర్‌న్యూస్ః** ప్రస్తుతం విద్యార్థులకు పాఠశాలలో విద్యతోపాటుగా క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉంటుందని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఎంతో దోహదపడుతాయని డోన్ డిఎస్‌పి శ్రీనివాసులు అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆర్అండ్‌బి అతిథి గృహం నందు ప్రభుత్వ, ప్రైవేటు పిఈటిలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ డిఎస్‌పి శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు చంద్రమౌళిగౌడ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాలలో క్రీడలను ప్రోత్సహించాలని అందుకు తనవంతు సహాయసహకారాలు అందిస్తానని, విద్యార్థినీ, విద్యార్థులను ఖచ్చితంగా ఆటల్లో పాల్గొనేలా చూడాలన్నారు. జాతీయ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారుడు చంద్రమౌళిగౌడ్ మాట్లాడుతూ పాత జ్ఞాపకాల గురించి, ఆటలలో పొల్గొని డోన్‌కు బాల్‌బ్యాడ్మింటన్ మరియు షటిల్ పోటీలలో పాల్గొని డోన్ మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనేలా పిఈటిలు విద్యార్థులను ప్రోత్సహించాలని, వారిలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయాలన్నారు. అంతకుముందు డోన్ డిఎస్‌పి శ్రీనివాసులును శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు పిఈటిలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 9న భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలు



శ్రీకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ పరమాత్మ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గీతా జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని పద్మావతినగర్‌లో వెలసిన శ్రీకృష్ణ మందిరంలో డిసెంబర్ 9న భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, ఆలయ అధ్యక్షులు పార్థసారథికృష్ణ, ఉపాధ్యక్షులు చంద్రస్వామిలు తెలిపారు. శనివారం ఆలయం ఆవరణంలో భగవద్గీత పోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మల్లు వెంకటరెడ్డి మాట్లాడుతూ 6వ అధ్యాయం ఆత్మ సంయమయోగంపై 6,7 తరగతులకు ఒక



గీతాజయంతి పోటీల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ మల్లు వెంకటరెడ్డి

విభాగంగా, 8, 9 తరగతులకు ఒక విభాగంగా, అదే విధంగా భగవద్గీత 18 అధ్యాయాలలోని 701శ్లోకాలు కంఠస్థం చేసిన వారికి 18సంవత్సరాల లోపు వారికి ఒక విభాగంగా, 18సంవత్సరాలు పైబడిన వారికి వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాలుగు విభాగాలుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు నగదు రూపంలో అందిస్తున్నట్లు తెలిఇపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు ఇందుకు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో కమిటీ కోశాధికారి వెంకటేశ్వర్లు, కార్యదర్శి శివశంకర్, పృధ్విరాజ్, చంద్రశేఖర్, గోపాల్, సుహాసిని, రాధాలక్ష్మి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో డిసెంబర్9వతేదీన భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, శ్రీకృష్ణ మందిరం అధ్యక్షుడు పార్థసారధి క్రిష్ణ, ఉపాధ్యక్షుడు రంగస్వామి అన్నారు. శనివారం శ్రీకృష్ణమందిరంలో పోటీలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6–7తరగతులకు ఒక విభాగంగా, 8–9 తరగతులకు ఒక విభాగంగా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి నగదు రూపంలో బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. వివరాల కోసం 9059802265, 9441008677 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీనేపల్లి వెంకటేశ్వర్లు, శివశంకర్‌యాదవ్, పృధ్వీరాజ్‌యాదవ్, చంద్రశేఖర్‌యాదవ్, గోపాల్‌యాదవ్, రామ్మోహన్‌యాదవ్, సూర్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మొబైల్‌కు వచ్చే తెలియని లింక్‌లను

# క్లిక్ చేయవద్దు : ఎస్పీ



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజలు తమ మొబైల్స్‌కు వచేచ తెలియని లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయవద్దని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. శనివారం కర్నూలు తాలూకా పోలీసుస్టేషన్ పరిధిలోని పుల్లయ్య కళాశాల, రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏ బ్యాంక్‌లు ఓటీపీలు అడగవన్నారు. దేశంలో ఎక్కడా డిజిటల్ అరెస్టులు జరుగలేదన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే సంఘటన జరిగిన వెంటనే బాధితులు 1930కు సమాచారం అందించాలన్నారు. కర్నూలు డీఎస్పీ జె.బాబుప్రసాద్ నగరంలో జరిగిన పలు సైబర్ నేరాలను వివరించారు. సైబర్ నేరాల పట్ల కుటుంబ సభ్యులకు, స్నేహితులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ శ్రీనివాసమూర్తి, శ్రీనివాసరావు, సీఐలు ప్రసాద్, అబ్దుల్‌గౌస్, శ్రీధర్ పాల్గొన్నారు.

## దేవస్థానం భూ వివాద స్థలంను

# తహశీల్దార్ పరిశీలన

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది దేవస్థానానికి సంబంధించిన స్థల భూ వివాదాన్ని శనివారం మహానంది తహశీల్దార్ రమాదేవి పరిశీలించారు. లింగుంట్ల జయరాం నాయుడు సంబంధించిన సర్వే నెంబరు 236లో 1.14 ఎకరాలు, 226–బి1లో 6 సెంట్ల స్థలం ఉంది. ఆ స్థలంలో పెద్దనంది ఎదురుగా మెయిన్ రోడ్డుకు రస్తా ఇవ్వాల్సిందిగా కోరుతూ అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి మహానంది క్షేత్రంలోని స్థలాన్ని పరిశీలించారు. జయరాం నాయుడు గతంలో తనకున్న 1.20 ఎకరాల భూమిలో 80 సెంట్లు కమ్మ అన్నసత్రానికి దానవిక్రయం చేశారు. మిగిలిన 40 సెంట్ల భూమిని 2022లో ల్యాండ్ కన్వెన్షన్ చేయించుకుని అందులో నేషనల్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్‌ను నిర్వహించాలనే ఉద్దేశంతో దేవాదాయ శాఖ కమీషనర్‌కు అర్జీ ఇవ్వడం జరిగింది. అయితే భక్తులు స్వామి వారికి దానం ఇచ్చిన భూమిలో నుంచి వీరికి రస్తా ఇవ్వడం కుదరదని తిరస్కరించారు. స్వామి వారికి ఇచ్చిన భూములలో రస్తా ఎవరికి ఇచ్చినా గ్రామస్తులు, భక్తుల నుంచి వ్యతిరేకత వస్తుందని మహానంది ఆలయ ఏఈఓ మధు, అధికారులు తహశీల్దార్‌కు వివరించారు.



అధికారులతో మాట్లాడుతున్న తహశీల్దార్